సూర్య
www.suryaa.com
30 Jan 2026 - Page 9

పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో రెడ్ క్రాస్ రక్తదాన శిబిరం

**సూర్య సెంటినరీ కాలనీ**



జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణు వర్ధన్ మాట్లాడుతూ రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ముఖ్యంగా అత్యవసర వైద్య అవసరాలకు రక్త నిల్వలు ఎంతో అవసరమని, ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రెడ్ క్రాస్ సిబ్బందిని కళాశాల యాజమాన్యం అభినందించింది. వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, సమాజ హితానికి ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్తలు కదాసి సదానందం, ఇందారం మహేంద్ర, గూడ శ్రీధర్, పట్టం కావ్య, ఇందారం అరుణ్, సుమతి, వి. తిరుపతి, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ రెడ్డి, విద్యార్థి వాలంటరీలు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# జేఎన్టీయూలో రక్తదాన శిబిరం



రక్తదానం చేసిన విద్యార్థికి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న వైస్ ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్

**కమాన్‌పూర్(సెంటినరీకాలనీ):** రామగిరి మండలం పన్నూరులోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వైస్ ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్ ప్రారంభించగా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది హాజరై రక్తదానం చేశారు. ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్తలు సదానందం, మహేంద్ర, శ్రీధర్, కావ్య, అరుణ్, సుమతి, తిరుపతి పాల్గొన్నారు.

Date : 30/01/2026 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo : 03